జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 15 | ఏప్రిల్ | 2025 • పేజీలు : 6

### పర్యాటకులు, సందర్శకులకు ట్రైబల్ మ్యూజియంలో
# గిరిజన చరిత్రను తెలియచేయండి

- -ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, ఏప్రిల్ 14,ప్రజాజ్యోతి :** ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంలో గిరిజన ఆచార సాంప్రదాయాలు, సంస్కృతిని సందర్శించేందుకు వచ్చే పర్యాటకులు, సందర్శకులకు చూపించి గిరిజన చరిత్రను చాటిచెప్పాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించారు. మ్యూజియం మిగతా 2 లో...



### సమాజంలో అసమానతలను రూపుమాపిన
# మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్

- 134వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ ,ఎస్పీ

**కొత్తగూడెం, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** సమాజంలో అగ్రకులాల పెత్తనాన్ని ధిక్కరించి బడుగు బలహీన వర్గాలలో అసమానతలను రూపుమాపిన మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. సోమవారం బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. తొలుత పోస్ట్ ఆఫీస్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు సమ న్యాయం కల్పించేందుకు రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని రాజ్యాంగం అందించిన ఫలాలతోటే ప్రస్తుతం ఉద్యోగాల్లో స్థిరపడ్డామని అన్నారు. భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని మహోన్నతమైన శక్తి అని అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన మిగతా 2 లో...



### స్వేచ్ఛా, సమానత్వమే..
# అంబేద్కర్ యిజం..

- అంబేద్కర్ ఆలోచనలు సమసమాజం వైపే..
- కులవ్యక్తి కాదు.. మహోన్నత శక్తి అంటూ కితాబు..
- నాటి తన మేధస్సే.. నేటి దేశానికి దిక్సూచి..
- సింగరేణి భవన్లో ఘనంగా అంబేద్కర్ 134 జయంతి వేడుకలు
- ముఖ్య అతిధిగా సింగరేణి సి అండ్ ఎండి ఎన్. బలరామ్ ఐఆర్ఎస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** అసమానతలు లేని సమాజ నిర్మాణం, ప్రతీ పౌరుడికి స్వేచ్ఛను అందించడమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని సింగరేణి సిఅండ్ ఎండి ఎన్. బలరామ్ నాయక్ ఐఆర్ఎస్ అన్నారు. భారత జాతిని ఏకతాటిపై నిలిపేందుకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శమని, ఆయన స్పష్టించిన మిగతా 2 లో...

# చోరీ చేసిన నిందితుడి అరెస్ట్

- -19.9 తులాల బంగారం, 20తులాల వెండి స్వాధీనం
- -24 గంటల్లో కేసును చేదించిన ఇల్లెందు పోలీసులు
- -పోలీసులకు రివార్డు అందజేసిన డిఎస్పి



**ఇల్లెందు, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** ఈనెల 12వ తేదీ తెల్లవారుజామున పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఓ ఇంట్లో దొంగతనం చేసిన నిందితుడి అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 19.9 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి వివరాలు వెల్లడించారు. ఈనెల 12వ తేదీ తెల్లవారుజామున కొత్త బస్టాండ్ సమీపంలోని పెద్దపల్లి కుమారస్వామి ఇంట్లో చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఘటనా స్థలానికి వెళ్ళి మిగతా 2 లో...

### ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని శంకుస్థాపన
### చేసిన ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని బేతంపూడి గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఇందిరమ్మ ఇండ్ల పట్టా అందుకున్న బత్తిని సాలమ్మ వైఫ్ ఆఫ్ లక్ష్మయ్య (లేటు) ఇంటి నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల నాయకులు ఈది గణేష్,భద్రు,పోశాలు, రెడ్యానాయక్,రేఖ రాంబాబు, శ్రీను, పూర్ణచంధర్, సమ్మయ్య, బండారి నర్సింహారావు, బత్తిని నర్సింహారావు, కొమరయ్య, నూకల ఎల్లయ్య, దేగటి అంజన్న, శ్రీను, పోరండ్ల రామ నరసయ్య, బచ్చలకూరి అశోక్, బానోత్ రవి, భూక్యా సర్దార్, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ పితామహుడు,స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- **బార్ అధ్యక్షులు కోట దేవదానం**



**భద్రాచలం,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి ):** డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్‌ను భారత రాజ్యాంగ పితామహుడని , స్ఫూర్తి ప్రదాత అని భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోట దేవదానం అన్నారు.అంబెడ్కర్ జయంతి సందర్భంగా భద్రాచలం అంబెడ్కర్ సెంటర్ లో అంబెడ్కర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అధ్యక్షుడు కోట దేవదానం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాబీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయం కృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. అందుకే ప్రతి సంవత్సరంఏప్రిల్ 14న అంబెడ్కర్ జయంతిని దేశవ్యాప్తంగ జయంతిగా జరుపుకుంటారని అన్నా రు. డాక్టర్ అంబేద్కర్ ఒక న్యాయవాది గా ,ఆర్థికవేత్త గా ,సామాజిక సంస్కర్త గా , భారత రాజ్యాంగ ప్రధాన రూప శిల్పి గా . ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ముసాయిదా కమిటీ కి చైర్మన్‌గా ఉన్నారని .బిఆర్ అంబేద్కర్ గత కొన్ని దశాబ్దాలుగా ప్రజలకు స్ఫూర్తిదాయయకంగా ఉన్నారన్నారు. విప్లవ పోరాట యోధుడు జార్జి రెడ్డి ఇదే రోజు ఏప్రిల్ 14 న మరణించినారని , ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు హక్కుల కోసం ఎన్నో పోరా టాలు చేసి అమరుడైన జార్జిరెడ్డి కి విప్లవ జోహార్లు అన్నారు.ఈ కార్యక్ర మంలో బార్ వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి,కోశాధికారి పేరాల నాగరాజు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి బండి రాం ప్రసాద్,పామరాజు తిరుమల రావు , అవులూరి సత్యనారాయణ, ఉలవల సురేష్, పలువురు పాల్గొన్నారు.

## జస్టిస్ శరత్ ను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు



**భద్రాచలం , ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి ):** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజ శరత్ ను భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట దేవదానం , సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందించారు. జిల్లాలో ఉన్న అదనపు సెషన్స్ కోర్టును ఇక్కడకు మార్చాలని, ఇప్పటి వరకు మొబైల్ కోర్టులో నిర్వహించే కేసులు వాదనల ఆర్థిక పరమైన పరిధి రూ.5 వేల వరకే ఉందని, దీన్ని మిగతా ప్రాంతాల్లోలా రూ.20 లక్షల వరకు పెంచాలని కోరారు. బార్ అసో సియేషన్ అధ్యక్షుడు కోటా దేవదానం, శ్రీనివాసచారి, నాగరాజు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల దేవుడు అంబేద్కర్

- **జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు చింతిరల రవికుమార్**



**భద్రాచలం,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి ):** బడుగు బలహీన వర్గాల దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ అని జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు చింతిరల రవికుమార్ అన్నారు .స్థానికి అంబేద్కర్ సెంటర్ నందు జయంతి వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎసి. సెల్ అధ్యక్షులు చింతిరల రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈసందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనదని ,బాబాసాహెబ్ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తున్నది అని అయన అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంధం శ్రీనివాస్ గౌడ్, తమ్మళ్ల వెంకటేశ్వర్లు (టీవీ), కురిచేటి శ్రీనివాస రావు, సేవాదళ్ నాయకులు గర్నేపల్లి. ఆశోక్ , శీలం. రామ్మోహన్ రెడ్డి,కార్తీక్, యూత్ కాంగ్రెస్ నాయకులు చితిరాల. సుధీర్, అనిత్,కాపుల. ఏసు, అరుణ్, యాడరి. ప్రదీప్, అనిల్,రేవంత్. ముత్యాల. సాయి భార్గవ్,మైనారిటీ నాయకులు షేక్. అలీమ్,మహిళా కాంగ్రెస్ నాయకులు సరిత, జయమ్మ తదితరులుపాల్గొన్నారు.

## చోరీ చేసిన నిందితుడి అరెస్ట్




(మొదటి పేజీ తరువాయి...)
పరిశీలించి, నిందితుడి ఆచూకీ కోసం ఎస్ హెచ్ ఓ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో 4 బృందాలను పంపినట్లు తెలిపారు. ఈనెల 14న బుగ్గ వాగు బ్రిడ్జి వద్ద ఇల్లందు ఎస్ఐ వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో హైదరాబాద్ ఉప్పుగూడకు చెందిన కోరి రాహుల్ (23) అనుమానాస్పదంగా కనిపించడంతో పాటు కంగారు పడుతున్నట్లు గమనించి అతని వద్ద ఉన్న బ్యాగును చెక్ చేయడం జరిగిందన్నారు. ఆ బ్యాగులో 19.9 తులాల బంగారం, 20 తులాల వెండి ఉందని, ఇది ఎక్కడిదని అడుగగా దొంగతనం చేశానని అంగీకరించినట్లు పేర్కొన్నారు. వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించి పూర్తిస్థాయిలో విచారించడం జరిగిందన్నారు. నిందితుడు కోరి రాహుల్ పై ఇప్పటికే 6 కేసులు ఉన్నాయని, పలుమార్లు జైలు శిక్ష సైతం అనుభవించాడని తెలిపారు. ఏది ఏమైనా 24 గంటల్లో భారీ చోరీని ఛేదించిన ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు నాగుల్ మీరా పఠాన్, సూర్యం, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారని డిఎస్పి తెలిపారు.

- **కేసును చేదించిన సిబ్బందికి రివార్డ్**

19.9 తూలాల బంగారం, 20 తులాల వెండి చోరీ విషయంలో సమయస్ఫూర్తితో చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న పోలీసులకు రూ. 1000 రివార్డును ఎస్పి ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను అందజేశారు. ఈ సమావేశంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు నాగుల్ మీరా పఠాన్, సూర్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యాటకులు, సందర్శకులకు ట్రైబల్ మ్యూజియంలో గిరిజన చరిత్రను తెలియచేయండి



(మొదటి పేజీ తరువాయి...)
బయట నిర్మించే మట్టి గృహాలు, మ్యూజియం లోపల గోడలపై గిరిజన కల్చర్ పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ట్రైబల్ మ్యూజియం సందర్శించేందుకు పెద్దసంఖ్యలో పర్యాటకులు తరలివస్తున్నారని, అన్ని కళాఖండాలు వారికి చూపించి గిరిజన చరిత్ర అందరికీ తెలిసేలా చేయాలన్నారు. గిరిజన వంటకాలు ఆస్వాదించేందుకు పర్యాటకులు వచ్చినప్పుడు తాజా వంటకాలు అందించాలని, అధిక ధరలకు పొరపాటున కూడా విక్రయించవద్దని ట్రైబల్ మ్యూజియం బాధ్యతను ఇన్చార్జ్ వీరాస్వామి సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, డీఈ హరీష్, డీఎస్వో ప్రభాకర్రావు, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛా, సమానత్వమే.. అంబేద్కర్ యిజం..



(మొదటి పేజీ తరువాయి...)
సమ సమాజ నిర్మాణం కోసం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి భవన్ లో సోమవారం జరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సి అండ్ ఎండి మాట్లాడుతూ .. స్వతంత్ర భారతదేశ ప్రగతికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిశా నిర్దేశం చేసిందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వల్లే ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛా, సమానత్వం, సమాన అవకాశాలు లభించాయన్నారు. కార్మికులకు, మహిళలకు హక్కులను కల్పించిన ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలోనే ప్రభావశీల వ్యక్తుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడని , అంబేద్కర్ చెప్పినట్లుగానే విద్య ద్వారానే అవకాశాలను దక్కించుకోగలుగుతామని, ప్రతీ ఒక్కరు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్ ) ఎస్.డి.ఎం.సుభానీ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ ప్రతినిధి బోడ భద్రు, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజంలో అసమానతలను రూపుమాపిన మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్

(మొదటి పేజీ తరువాయి...)
కోసం ప్రతి యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కన్వీనర్ మారపాక రమేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంద హనుమంతు మద్దెల శివకుమార్ బాలశౌరి, నవతన్, పూల రవీందర్, చదలవాడ సూరి, గిడ్ల పరంజ్యోతి రావు, ఎస్ కే సాబీర్ పాషా బిక్కసాని నాగేశ్వరరావు మచ్చ వెంకటేశ్వర్లు, కూరపాటి రవీందర్ దాసరి శ్రీనివాస్, దాసరి సారథి, కూసపాటి శ్రీనివాస్, బొంకూరి పరమేష్, కొప్పుల రమేష్, ఏర్పుల సుధాకర్, బొమ్మెర శ్రీనివాస్, అధికారులు, అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఎం అండ్ హెచ్ ఓ భాస్కర్ నాయక్, డి. ఎస్. పి అబ్దుల్ రహమాన్, వన్ టౌన్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ ఆదర్శప్రాయుడు డా. బి.ఆర్ అంబేద్కర్

**ఇల్లందు, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** అందరికీ ఆదర్శప్రాయుడు డా. బి.ఆర్ అంబేద్కర్ అని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కోర్టు ఏరియాలో గల బీసీ బాలుర వసతి గృహం నందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పునస్కరించుకొని ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ముందుగా జడ్జి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి



మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని, సమాజంలో అన్ని వర్గాల హక్కులు, స్వేచ్ఛ, సమైక్యత కోసం ఎంతో కృషి చేశారన్నారు. అట్టడుగు వర్గాల, అభ్యున్నతికి తోడ్పాటు అందించడంతో పాటు పేదల జీవితాల్లో వెలుగు నింపాలని పరితపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అంబేద్కర్ జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలు నెరవేర్చే విధంగా కృషి చేయడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళుల ని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, హాస్టల్ వార్డెన్ కె. రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరణ

**ఇల్లందు, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** ఇల్లందు 1 నూతన ఎస్ఐ గా ఎస్. కె. హసీనా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2020 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన హసీనా మొదట మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటి కోర్ లో విధులు నిర్వహించి, ఇల్లందు ఎస్ఐ గా పనిచేస్తున్న నాగుల్ మీరా పఠాన్ బదిలీ కావడంతో ఇల్లందు 1 ఎస్ఐగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ హసీనా మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణలను మర్యాదపూర్వకంగా కలిశారు.



## గూడెంలో ఘనంగా అంబేద్కర్ జయింతి వేడుకలు





**కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా డా. బిఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవ వేడుక కార్యక్రమంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు వ్యవహారాల ఇంచార్జ్ బి జె పి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి కొత్తగూడెం అంబేద్కర్ సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించడం జరిగిందన్నారు. తదనంతరం పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డా. బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఈ దేశాన్ని పరిపాలిస్తుందని దానికి ఉదాహరణ భారతదేశ మొదటి మహిళ, ద్రౌపతి ముర్మును రాష్ట్రపతిని చేయడం, ఈ దేశంలో ఒకే రాజ్యాంగం అమలుపరిచే విధంగా 370 జీవో రద్దు, ముస్లిం మహిళలకు సమానత్వం కల్పించే త్రిబుల్ తలాఖ్, మహిళా బిల్లు అమలు చేయడం అనే అంశాలను ఆనాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన వేనని అన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను ఘనంగా సన్మానించారు. 1) ఏమునూరి లక్ష్మీ బాయ్ మాజీ వార్డ్ కౌన్సిలర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సి విజిలెన్స్ కమిటీ మెంబెర్. 2) చింతల సూర్య నారాయణ భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ నాయకుడు బోర్డు మెంబర్. 3) ఈరెల్లి నాగేశ్వరరావు డిప్యూటీ కలెక్టర్ (తెలంగాణ). తదనంతరం సెంటి మేరీ స్కూల్ ముందు స్వచ్ఛభారత్ లో భాగంగా పారిశుద్ధ కార్మికులతో వీధులను శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులకు ఆర్థిక సహాయం చేసి, పారిశుద్ధ్య కార్మికుల శ్రమకు వెలకట్టలేమని వారికి పాదాభివందనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీను, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్, కొత్తగూడెం కన్వీనర్ టి. నరేంద్రబాబు, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మలోత్ గాంధీ నాయక్, మండల అధ్యక్షులు బిజెపి ఎస్సి మాజి మండల అధ్యక్షులు గుంపుల మహేష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శప్రాయుడు డా. బి.ఆర్ అంబేద్కర్



**ఇల్లందు, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** అందరికీ ఆదర్శప్రాయుడు డా. బి.ఆర్ అంబేద్కర్ అని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కోర్టు ఏరియాలో గల బీసీ బాలుర వసతి గృహం నందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పునస్కరించుకొని ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ముందుగా జడ్జి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని, సమాజంలో అన్ని వర్గాల హక్కులు, స్వేచ్ఛ, సమైక్యత కోసం ఎంతో కృషి చేశారన్నారు. అట్టడుగు వర్గాల, అభ్యున్నతికి తోడ్పాటు అందించడంతో పాటు పేదల జీవితాల్లో వెలుగు నింపాలని పరితపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అంబేద్కర్ జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలు నెరవేర్చే విధంగా కృషి చేయడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళులని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, హాస్టల్ వార్డెన్ కె. రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి ప్రాంగణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి




**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** స్థానిక లక్ష్మీదేవి పల్లి మండలంలోని త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడని, రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన జీవిత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీష్, సి ఆర్ ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, వై వి సురేష్, సౌజన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఇల్లందు, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళు లర్పించారు. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారువారు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనంలోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడని, అతను వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టారని, ఆయన దళితులపై అంటారానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యంగ శిల్పి అని, అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్సీ (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించరన్నారు. అంబేద్కర్ న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని, ఆయన మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశారని, అనంతరం భారత దేశ స్వాతంత్రం పత్రికల ప్రచురణ దళితుల సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాదిగ జెఏసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు



**ఇల్లెందు, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** పట్టణంలోని శ్రీ హరిహర క్షేత్రంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి విషూ పర్వదినం (పుట్టినరోజు) ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ గందే సదానందం, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేకాలు, గణపతి హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారి మహా పడిపూజ కార్యక్రమం ఆలయ అర్చకులు ప్రదీప్ శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో జరిపారు. పడిపూజను పురస్కరించుకుని భజన కార్యక్రమం నగేష్ గురుస్వామి, కోటి గురుస్వామి, చారి గురుస్వామి ఆధ్వర్యంలో ఎంతో వైభవోపేతంగా నిర్వ హించారు. అనంతరం స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్ర సాదం వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ నిర్వహణ అధికారి బి. సూర్యప్రకాష్ రావు, ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, పింగళి నరేష్, చిట్టి బాబు, పెద్దినేని హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** చిన్ననాటి స్నేహితులంత ఒకచోట కలిస్తే బాగుంటుంది అని ఆలోచించారు. చదువుకొని ఎక్కడెక్కడో ఉద్యోగాలు వ్యాపారాలు చేస్తున్నవారు 22సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఆనాటి అనుభవాలు పంచుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒక్కొక్కరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కుశలప్రశ్నలు వేసుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. పాల్వంచ హిల్ వ్యూ రిసార్ట్ లో పూర్వ విద్యార్థులు సోమవారం సమావేశమయ్యారు. 2002-2003 త్రివేణి టాలెంట్ స్కూల్ కొత్తగూడెం పదో తరగతి చదువుకున్న 50 మంది విద్యార్థులు పాఠశాలకు వచ్చి తరగతి గదులు పరిశీలించి చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకుని మురిసిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి అతిధులుగా త్రివేణి స్కూల్ డైరెక్టర్ వీరేందర్ చౌదరి గొల్లపూడి త్రివేణి స్కూల్ ప్రిన్సిపాల్ మురళి, తెలుగు టీచర్ మోహనా చారి మాట్లాడుతూ అప్పటి కాలంలో విద్యార్థుల్లో ఉన్న క్రమశిక్షణ, వినయ విధేయతలు, భయము, భక్తి నేటితరం విద్యార్థులలో మచ్చుకైన కనిపించట్లేదు అని అన్నారు. తమ దగ్గర చదువుకున్న పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండడం తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ కన్నబిడ్డలతో సమానమని ఇంకా ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థిలు అందరూ తమ బాల్య స్నేహితులందరికీ కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉప్పుశెట్టి రాకేష్, మల్లెల వంశీ, ధర్మపురి వంశీ, నరేష్, వినయ్, అరుణ్, కళ్యాణ్ చక్రవర్తి, చక్రవర్తి సాయి సందీప్, తేజ, సత్యమూర్తి, శశాంక్, ఫానిత, మాధురి, జోష్ణ, కవిత పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఆదేశాల మేరకు ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ పండగ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఇల్లందు నియోజకవర్గ కార్యదర్శి మంచాల జాన్ బాబు, గౌరవ అధ్యక్షులు తమిదాల బిక్షం, ఉపాధ్యక్షులు బిసా రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డి శ్రీనివాస్, సభ్యులు ఆంబోజు వెంకట్, బండి సుధాకర్, కల్లోజు శ్రీను, బియ్యని స్వామి దాస్, బియ్యని గోపాల్, అఫ్జల్, ధారా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పాల్వంచ, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి :** మాల మహానాడు పాల్వంచ పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను పాత పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు దారా చిరంజీవి అధ్యక్షతన జరిగిన జయంతి వేడుకల్లో కుల మతాలకు అతీతంగా యస్.సీ, యస్టీ, బీ.సీ, మైనారిటీ నాయకులు పాల్గొని విజయవంతం చేసారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బరగడి దేవదానం, వాసుమల్ల సుందర్ రావు, గుర్రం లక్ష్మయ్య, వాసుమల్ల వీరాస్వామి, పెంకి శ్రీనివాసరావు, రహమాన, ఖాజామియా, రాములు నాయక్, నామా నవీన్, దాసరి గౌతమ్, రూపర్స్, తులసీరాం, యాకూబ్, నబీ సాహెబ్, కుడికాల ఆంజనేయులు, బర్ల వెంకట రత్నం, శనగ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఇల్లందు, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ, టియం ఆర్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, బిఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు దిండిగల రాజేందర్, టియం ఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్ మాదిగ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్. రంగనాథ్, పరుచూరి వెంకటేశ్వర్లు, జెకె శ్రీనివాస్, సిలివేరు సత్యనారాయణ, జాఫర్ హుస్సేన్, ఆదూరి రవి, యంటెక్ మహేందర్, నభి, వసంత్, ఎర్రబెల్లి కృష్ణయ్య, గిన్నారపు రాజేష్, జబ్బార్, గడ్డి శ్రీనివాస్, నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత, చాంద్ పాషా, పలువురు నాయకులు, కార్యకర్తలు, టియంఆర్పిఎస్ నాయకులు బోశాల దుర్గారావు, పెరక సురేష్, గుండెపాక కిరణ్, తాళ్ల శివ, తిప్పారపు ముత్తయ్య, అంబోజి శశాంక్ బాబు, పెరిక కవిత పాల్గొన్నారు.

## మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- రాజ్యాంగ పరిరక్షణకోసం ప్రతిన బూనుదాం
- బడుగుల ఆశాజ్యోతి.. మానవ హక్కుల దిక్సూచి అంబేద్కర్
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి
- జయంతి వేడుకల్లో పాల్గొని ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం , ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి :** దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. నవభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబెద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు, మానవ హక్కులకు అంబెద్కర్ దిక్సూచి అంబెద్కర్ అని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించి పెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. భావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, ధనలక్ష్మి, కె రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు, జె గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, పి ప్రశాంత్, కృష్ణయ్య, జహీర్, దాట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్... భారతీయుల గుండెల్లో పదిలం

- ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతీయుల గుండెల్లో పదిలంగా ఉంటారని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఐటీడీఏ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. తొలుత యూనిట్ అధికారులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మిక, కర్షకుల అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం అంబేద్కర్ తపించారని, అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశానికి దిక్సూచిగా మారిందన్నారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, ఎస్ఓసీ రవీంద్రనాథ్, ఏసీఎంవో రమణయ్య, డీఎస్వో ప్రభాకర్రావు, డీఈ హరీష్, -జీసీడీవో అలివేలు, మంగతాయారు, మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు



**టేకులపల్లి, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు టేకులపల్లి మండలంలో ఘనంగా టేకులపల్లి శ్రీ కోదండ రామాలయంలో అయ్యప్ప గురు స్వాములు అయ్యప్ప భక్తులు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోరం సురేందర్, ఇస్లావత్ రెడ్యా నాయక్, పోశాలు, ఇది గణేష్ , కిరణ్, బోడా మంగలాల్, గుండా నరసింహారావు, లక్కినేని సురేందర్ రావు, బోడా పుణ్య, మాన్సింగ్ ధర్మ , కృష్ణ ,ముత్తు, నెల్లూరు రవి, రాధాకృష్ణ ,తార్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తడకలపూడి పంచాయతీ కోక్యతండాలో శ్రీ మణికంత ఆలయంలో అయ్యప్పస్వామి పుట్టినరోజు వేడుకలు నిర్వహించి అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ గోపాల్ ,మాలోతు నరేందర్ ,గుగులోతు నారాయణ, శేఖర్, రమేష్ ,వెంకటేష్ ,మంగిలాల్, బాలు, సురేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు









**భద్రాచలం ,ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, బీఆర్ఎస్ కోకన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని కొనియా డారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొల్లం జయప్రేమ్కుమార్, తూతిక ప్రకాష్, మోహనరావు, అంబటికృష్ణ, రావూరి రవికిరణ్, యువజన నాయకులు డేనియల్ ప్రదీప్, కొల్లిపాక శివ, బాబి, ఇమంది నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు పూజల లక్ష్మి, శారద, స్రవంతి, జ్యోతి, రమాదేవి, సరోబి, మంగ, ఎస్.మంగ తదితరులు పాల్గొన్నారు.

**ఆల్ ఫెన్షనర్స్ ఆధ్వర్యంలో...** పట్టణంలోని పాత ఎస్ఐసీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావుతో పాటు బాధ్యులు మాదిరెడ్డి రామ్మోహనరావు, రాజబాబు, శివప్రసాద్, సుబ్బయ్యచౌదరి, సుబ్రమణ్యం, రమణలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి –ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలరావు, కిషన్ రావు , చుక్కా రాంబాబు, కన్నయ్యలాల్ తదితరులు పాల్గొన్నారు. తొలుత రిటైర్డ్ పెన్షనర్లకు మిఠాయిలు పంచిపెట్టారు.

**మాలమహానాడు ఆధ్వర్యంలో ...** భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో ఘనంగా అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ సెంటర్లో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్రాజ్ గారి ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు భద్రాచలం రవాణా శాఖ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య లు హాజరయి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సరెళ్ళ నరేష్ , వెంకటేష్, శ్రీను దేగల వంశీ, దేగల శివ, దేగల పద్మారావు బుయ్యన వీరబాబు, బర్ల రామకృష్ణ, తుమ్మల రాణి, సుహాసిని, సత్యవతి, జయమ్మ, దుర్గ, రాణి, వెంకటమ్మ, శేషమ్మ, అల్లాడి జయరాజు, సన్నీ,మున్నా సందీప్,జస్వంత్, పాల్గొన్నారు.

**దాసరి శేఖర్ ఆధ్వర్యంలో ...** మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ ఆధ్వర్యంలో భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వెంకట్రావు , స్థానిక టిడిపి లీడర్ ఎస్కే అజీమ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు అవమానాలు భరించి ఈ రాజ్యాంగాన్ని దేశానికి అందించారని అన్నారు . ఈ కార్యక్రమంలో రంగారావు వెంకట రెడ్డి బండారు నాగేశ్వరావు పూర్ణ బుడితి రవిబాబు చిన్నగంట్ల ప్రసాద్ దేవరాజ్ అర్జున్ ఏసురత్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలో మూలవరులకు హైదరాబాద్ కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 14,ప్రజా జ్యోతి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు బూర్గంపాడు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన బూర్గం పహాడ్ లో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీవో జమలా రెడ్డి, ఇన్చార్జ్ ఎంపిఓ బాలయ్య, సెక్రటరీ ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దళిత వర్గాల విద్య,సామాజిక సమానత్వం కోసం ఉద్యమించి అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పోరాడిన దాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. కులం పునాదుల మీద జాతిని నిర్మించలేమని తెలిపిన మహనీయుడు అంబేద్కరని...కుల,మత,వర్గ విభేదాలు లేకుండా ఆయన జయంతిని జరుపుకోవడం సంతోషదాయకమని తెలిపారు.అదేవిధంగా మండలంలోని పినపాక పట్టి నగర్, మొరంపల్లి బంజర్, సారపాక, కృష్ణ సాగర్ గ్రామాల్లో యువజన సంఘాలు, పలు పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ప్రపంచం ఖ్యాతి భారత దేశ దిక్సూచి, మహాజ్ఞాని..డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- **ఘనంగా 134వ జయంతి వేడుకలు**
- **ముఖ్య అతిధులుగా డైరెక్టర్ (ఈ&ఎం) , డైరక్టర్ (పి&పి) & పా**





**కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్రి 134వ జయంతి వేడుకలను సింగరేణి ప్రధాన కార్యాలయ, హెచ్ ఆర్ డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్, ఐ ఆర్&పి ఎం కవితా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ (ఈ&ఎం) డి.సత్యనారాయణ రావు, విశిష్ట అతిధి డైరక్టర్ (పి&పి) &పా కే. వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి డా. బిఆర్ అంబేద్కర్రి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేడ్కర్ ముఖ్యంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రజస్వామ్యం అనే ముఖ్యమైన సూత్రాలపై ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలిగితే ఈ సమాజంలో ఎవరు కూడా వివక్షత కు గురికాకుండా అందరూ కూడా సమానమైన ఫలాలను పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో విద్య వలన వ్యవస్థను మార్చవచ్చు అని పునరుద్ఘాటించారు. అంబేడ్కర్ చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలను, అవరోధాలను అధిగమించారని తెలిపారు. వారు అకుంఠిత దీక్ష ద్వారా ఎన్నో డిగ్రీలు, డాక్టరేట్లు చేసి సమాజంలో ఉన్న రుగ్మతలను రూపు మాపారాని, ఆయనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారత దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ మన రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. డా బిఆర్ అంబేద్కర్ భారత దేశ దిక్సూచి, మహాజ్ఞాని, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచం ఖ్యాతిని పొందినదని, అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు. దేశ సమైఖ్యతను ఆకాంక్షించిన మహనీయుడని కొనియాడారు. అందరూ బాగా చదువుకోవాలని తద్వారా సంస్కారం సమానత్వం మానవ హక్కులు విజ్ఞత తెలుస్తుందని వివరించిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సూచించారు. అంబేద్కర్ గారు నిర్దేశించిన మార్గాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించటమే మనం అంబేద్కర్ గారికి ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. అదే విధంగా మన సిఎండి ఎన్.బలరామ్, ఐ ఆర్ ఎస్ మార్గనిర్దేశంలో మన సంస్థలో కూడా ఎస్సి, ఎస్టి, బిసి లను ప్రోత్సహించడంలో గాని ఎక్కడా కూడా వివక్ష లేకుండా రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటుందని, సింగరేణి సంస్థ లో రిజర్వేషన్, ఆర్ఓఆర్ అమలు చేస్తున్నామని అన్నారు. అదే విధముగా సంస్థకి 2025-26 ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి లక్ష్య సాధనలో సహకరించి సంస్థ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి, సమాజానికి అందించిన సేవలను ఈ తరం విద్యార్థుల యందు అవగాహన కల్గించించడానికి నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జి ఎం(ఈ&ఎం) ఎలిషా , జి ఎం(ఆర్&డి) ఎం.కనకయ్య, జి ఎం(ఈ&ఎం) ఎన్.దామోదర్, గుర్తింపు సంఘం (ఏ ఐటియూ సి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్ వి.రమణ మూర్తి, ప్రతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, సి ఎం ఓ ఏ ఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటాచారి, లైసన్ ఆఫీసర్లు కే.హాతిరామ్, ఎస్ టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు. బి.కర్ణ, ఎస్ సి అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.ఓదెలు, ఎక్జిక్యూటివ్ మెంబర్ పి.అంకుష్, ఎస్ సి /ఎస్ టి సంక్షేమ సంఘం నాయకులు బి. నాగేశ్వరరావు, కోదండరామ్, గోనె శ్రీకాంత్, , డి జి ఎం([పర్సనల్) & లైసన్ సెల్ ఇంచార్జ్ కే.అజయ్ కుమార్, ఏజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్, డి జి ఎం(పర్సనల్)లు కే.నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, డి వై.పి ఎం బి.సుశీల్ కుమార్, సీనియర్ పి ఓ టి.శ్రీనివాస రావు, , మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, సివిల్, పర్సనల్, ఈ&ఎం మరియు ఇతర అధికారులు, ఎస్సి & ఎస్టి సంఘ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మనే ప్రసాదిస్తుంది డాక్టర్ మహమూద్ పాషా





**భద్రాచలం, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ కొప్పుల మురళి జన్మదినాన్ని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని బ్లడ్ బ్యాంక్ నందు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలు , తల సేమియా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న వారి కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చేసారు ఈ రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ మహమ్మద్ పాషా మాట్లాడుతూ ఈ రోజుల్లో యువత పుట్టినరోజు అంటే కేక్ కటింగ్ లు పార్టీలు జరుపుకునే రోజులలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మధర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను నిర్వాహకులను అభినందించారు. ఆరోగ్యంగా ఉన్నవారు మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారు అని అన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధ పడుతున్న పిల్లలు 21 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు.అలాగే ప్రతి రోజూ గర్భిణీ మహిళలకు సకాలంలో రక్తం సరియైన సమయంలో దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారని, అలాగే ఎందరో. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుంది తెలిపారు. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపడవచ్చు అని అన్నారు.రక్త నిలువలు పెంచేందుకు స్వచ్ఛందంగా యువత ,విద్యార్థులు ముందుకు రావాలని కోరారు.రక్తదానం చేయడం వలన మనిషి శరీరంలో రక్త ప్రసరణ సక్రమంగా ఉండటంతో పాటు గుండె సంబంధిత వ్యాధుల నుండి కూడా కాపాడటంతో పాటు మనిషి ఆయుషుని పెంచుతుందని అన్నారు. అడగానే స్పందించి అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా రక్తదానం చేసినా ప్రతీ ఒక్కరికీ మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 20 మంది రక్తదానం చేశారని ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి తెలియజేశారు. అనంతరం రక్తదాతలకు డౌన్లోడ్ సర్టిఫికెట్స్, పండ్లు , ఫ్రూటీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి , ట్రస్టు నిర్వాహకులు జయరాం, ఎడ్విన్ కిషోర్, బురం.నవీన్, శ్రీకాంత్, పడిదెల వంశీ, ఆనంద్, అజిత్, ఉమామహేశ్వరరావు, లోకేష్, మధుసూదన్ రావు, టి నవీన్, సారయ్య, రాజు, చంటి, భాను ప్రకాష్, పవన్ కళ్యాణ్, సాయి వీరేష్, విజయ్ ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ చందు, శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- రాజ్యాంగ పరిరక్షణకోసం ప్రతిన బూనుదాం
- బడుగుల ఆశాజ్యోతి..మానవ హక్కుల దిక్సూచి అంబెద్కర్
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ 134వ జయంతి
- జయంతి వేడుకల్లో పాల్గొని ఘననివాళు లర్పించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షుచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు అన్నారు. నవభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబెడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనం నేని మాట్లాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు, మానవ హక్కులకు అంబెద్కర్ దిక్సూచి అంబెద్కర్ అని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళి తులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, ధనలక్ష్మి, కె రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు, జె గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీ నారాయణ, మాతంగి లింగయ్య, పి ప్రశాంత్, కృష్ణయ్య, జహీర్, దాట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్ల లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

- మహనీయునికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పలు పార్టీల నాయకులు



**చర్ల, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి సూచనల మేరకు జాతీయ మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు తోటమల్ల గోపాలరావు అధ్యక్షతన 14-04-25, సోమవారం నాడు నవభారత నిర్మాత, రాజ్యాంగ రూపకర్త, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను చర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన చర్ల సీఐ ఏ రాజు వర్మ , ఎస్ ఐ ఆర్ నర్సిరెడ్డి , జాతీయ మాల మహానాడుజిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ మాల మహానాడు మండల సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు రమణారావు, దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు ( రిటైర్డ్ ఉపాధ్యాయులు), మండల అధ్యక్షులు మోత్కూరి ప్రభాకర్, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ బోళ్ల వినోద్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పురవీధుల గుండా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ జయంతిని అత్యంత వైభవంగా ఎంతో ఆనందంగా ఉల్లాసంగా ర్యాలీ నిర్వహించి, మిఠాయిలు పంచుకొని అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోటమల్ల వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి చీదరగడ్డ రవి, భద్రాచలం నియోజకవర్గ నాయకులు కారంపూడి సాల్మన్, తోటమల్ల విజయ రావు, నిట్ట అబ్బులు, రుంజాసుమన్, తోటమల్ల కృష్ణారావు, కొంగూరు సత్య నారాయణ, రుంజా రాజా, మైపా జోగారావు, కోడి రెక్కల వెంకటేశ్వర్లు, ఇప్పా ప్రభుదాస్, చీదరగడ్డ వినోద్, మైస కాసుబాబు, కొంగూరు ప్రదీప్ కుమార్, బట్ట అనిల్, కర్రీ చింటూ, తోట అభిషేక్, రుంజ సోను, రుంజా ప్రకాష్, నిట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చాలనే బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా పోరాడుదాం



**టేకులపల్లి, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ముందు చూపుతో భారత రాజ్యాంగం పొందుపరిచారని భారత రాజ్యాంగంలో భారత ప్రజల కు ప్రజాస్వామ్య వాక్ స్వతంత్ర,పత్రిక స్వేచ్ఛ ఇంకా అనేక రకాల హక్కులను పొందుపరిచారని అదేవిధంగా రిజర్వేషన్లను రూపొందించారని ఆ రాజ్యాంగం వెలుగులో భారతదేశంలోని బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఉద్యోగ ఉపాధి ఇతర అవకాశాలు కల్పించబడ్డాయని అన్నారు.కానీ నేడు బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మాన్ని తీసుకురావాలని తీవ్ర ప్రయత్నం చేస్తుందని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కీర్తిస్తూనే తాను రూపొందించిన రాజ్యాంగాన్ని కూల్చాలని శతవిధాల ప్రయత్నం చేస్తుందని అన్నారు నేటి పౌరులు బిజెపి కుట్రలను బ్రద్దలు కొట్టాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం భారత పౌరులపై ఉందని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గుగులోతు రామచంద్, పివైఎల్ రాష్ట్ర కోశాధికారి నోముల భానుచందర్, ఎట్టి నరసింహారావు, ధరావత్ వెంకన్న, భూక్య నర్సింగ్, బానోతు వెంకట్రాం , కోడం రవి తదితరులు పాల్గొన్నారు .